కథ

డా.కొఠారి వాణీ చలపతిరావు

# అబ్బాయి పెళ్లి

**అభిషేక్‌కు పెళ్లి కుదిరింది.**

**ఒకే ఒక అమ్మాయి. అక్షరను పెళ్లి చూపులు చూడటం, వచ్చేయడం 'ఓ.కే' చెప్పేయడం, ముహూర్తాలు కూడా పెట్టుకోవడం చకచకా జరిగిపోయాయి.**

**వచ్చిన సంబంధానికల్లా దర్జాగా మగపిల్లవాడి తరపువాళ్లం అన్న అభిజాత్యంతో కారులో పెళ్లిచూపులకు బయల్దేరి... అమ్మాయి తల్లిదండ్రులను ఉరుకులు పెట్టించి పెట్టినవన్నీ తినేసి కాబోయే పెళ్లికూతుర్ని అడ్డమైన ప్రశ్నలూ అడిగేసి టేపుతో ఒడ్డూ పొడుగు లావూ కొలిచేసుకుని రోజుల తరబడీ వాళ్లను ఊరించి ఊరించి చివరకు 'నో' చెప్పడం వంటివన్నీ జరగక పోవడానికి కారణం అభిషేక్ తల్లి అనుపమే!**

"అభీ! అమ్మాయిల ఫోటో బయోడేటా తెప్పిస్తాను. అందులో నీకు సూటబుల్‌గా ఉన్న అమ్మాయి ఎవరో చూసుకుని ముందుగా సెలెక్ట్ చేసుకుంటే వెళ్లి అమ్మాయిని చూసొద్దాం. అంతేగానీ పదిమంది అమ్మాయిలను చూసి బాగాలేదని, నచ్చలేదని...వాళ్లను..బాధపెట్టొద్దు. ఆడపిల్ల వస్తువు కాదు. మనసున్న మనిషి. అయినా అందరమ్మాయిలు బాగానే ఉంటారు. నువ్వు చూసుకోవలసింది నీ పర్సనాలిటీకి, నీ మనస్తత్వానికి సూటయ్యే అమ్మాయి కాదా అని మాత్రమే!" అని చెప్పింది అనుపమ.

తల్లి మాటలు నిజమే అనిపించి తల ఊపాడు అభిషేక్. అమ్మ కడుపులో ఉన్నప్పుడే రక్తంలో, జీన్స్‌లో సహజసిద్ధంగా అలవడిన సంస్కారానికి, ఆమె చిన్నప్పుడే ఉగ్గుపాలతో రంగరించి పోసిన సహృదయత తోడై మంచి మనిషిగా తీర్చిదిద్దాయి అభిషేక్‌ని.

అందుకనే ఫోటోలో ముందు అక్షరను చూసీ చూడగానే "నా జీవిత భాగస్వామినిగా ఈ అమ్మాయి అయితే సరిపోతుందని" అనిపించి పెళ్లిచూపులు చూసి సంబంధం సెటిల్ చేసుకున్నాడు అభిషేక్. అనుపమ సైతం కాబోయే కోడల్ని "నీకు వంట వచ్చా? సంగీతం వచ్చా?" వంటి ప్రశ్నలు వేయకుండా "గొంతు ఎలా ఉంటుందో, నడక ఎలా ఉంటుందో" అనుకుంటూ పరీక్షలు పెట్టకుండా చాలా హుందాగా వ్యవహరించి "అక్కడ కూర్చుంది తన కూతురే" అన్నంత చనువుగా ప్రేమగా వ్యవహరించింది. అభిషేక్ తండ్రి ఆనందరావు ఇంట్లో బయలుదేరే ముందే భార్యను, కొడుకును ఉద్దేశించి-

"సంతలో పశువుని అమ్మినట్లు కట్నానికి అభిషేక్‌ను అమ్మటం చదువు, సంస్కారం ఉన్న మనుషులుగా మనం చేయకూడని పని! కనుక వాళ్లంతట వాళ్లు కట్నం ప్రసక్తి తెచ్చినా మనం సున్నితంగా 'నో' చెప్పాలి. కానుకలు, లాంచనాలు, ఘనంగా పెళ్లి వేడుకలు ఇవి కూడా... ఒక విధంగా ఆడపిల్లల తల్లిదండ్రులను దోచుకోవడమే! 'పెళ్లి' అనే కార్యక్రమంలో మగ, ఆడ, ఎక్కువ, తక్కువ అన్న భేదభావాలు ఉండకూడదు. అలా ఉంటే ఆడపిల్లలను, వాళ్లను కన్నవాళ్లను కించపరిచినట్టే. అవమానించినట్టే!" అన్నాడు. దానికి పొడిగింపుగా అనుపమ అంది.

"ఒక ఆడ, మగ కలిసి చేసుకునే పెళ్లికి, కాపురానికి ఇద్దరికీ సమ ప్రాధాన్యత ఉండాలి. ఏడడుగుల బంధంలో డబ్బుకు చోటిస్తే ఇక అది వ్యాపారం అవుతుందే కానీ దాంపత్య జీవితం కాదు"

తల్లిదండ్రుల మాటల్ని శ్రద్ధగా విన్నాడు అభిషేక్. విని.. మనసుకు పట్టించుకుని మౌనంగానే ఆమోదించాడు. పెళ్లిచూపులలో చాలా హుందాగా వ్యవహరించాడు. చామనఛాయ మేనితో, చురుకైన కళ్లతో, షార్ప్ ఫీచర్స్‌తో చలాకీగా, ఇంటెలిజెంట్‌గా కనిపించిన అక్షర అతనికి అద్భుతంగా నచ్చేసింది.

వెనకటితరం ఆడపిల్లలా తల వంచుకుని కూర్చుని సిగ్గుతో మెలికలు తిరిగిపోకుండా నడుము నిటారుగా పెట్టి కూర్చుని తల ఎత్తి సూటిగా చూస్తూ స్పష్టమైన గొంతుతో మాట్లాడుతున్న ఆ అమ్మాయిని చూసి ముచ్చటపడింది అనుపమ. ఆడపిల్ల ఎంత మారింది? మారిన ఆడపిల్ల ఎంత హుందాగా, అందంగా ఉంది? అని ఆశ్చర్యపోయింది.

అనుపమ.. అక్షర తల్లి రాజ్యలక్ష్మితో అంది.

"సంప్రదాయం పేరుతో ఇలా పెళ్లిచూపులకు వచ్చి అమ్మాయిని, మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం మాకు అస్సలు ఇష్టం లేదు. మిమ్మల్ని మా ఇంటికి ఆహ్వానించడమో ఏ హోటల్‌లోనయినా అందరం కల్సుకుని మాట్లాడుకోవటమో చేస్తే బాగుంటుందని అనిపించింది. కానీ.." అని అంటూండగానే రాజ్యలక్ష్మి అందుకుని-

"ఇప్పుడు మీరు మాత్రం మా ఇంటికి పెళ్లిచూపులకు వచ్చామని ఎందుకనుకోవాలి. మా ఆహ్వానం మీద జస్ట్ ఫ్రెండ్లీగా వచ్చామనే అనుకోండి. అయినా ఇప్పుడు ఇక్కడ కూడా 'పెళ్లిచూపుల' సీన్ ఏమీ కనిపించటంలేదు కదా. అందరం కలిసి సరదాగా మాట్లాడుకుంటున్నాం" అంది నవ్వుతూ.

నిజానికి ఆ వాతావరణం అందరికీ నచ్చింది.

నలుగురు పెద్దలూ కలిసి ఒకరి కుటుంబ విశేషాలను మరొకరు పరిచయం చేసుకున్నారు.

అభిషేక్ ఒకరి అభిప్రాయాలను ఒకరు చెప్పుకున్నారు. అభిరుచులను, కెరీర్ ప్లాన్స్‌ను కలబోసుకున్నారు.

అక్కడికక్కడే అబ్బాయిని, అమ్మాయిని "మీరిద్దరూ లైఫ్ పార్టనర్స్ కావాలని అనుకుంటున్నారా లేదా?" అని అడిగి.. ఇద్దరూ "ఓ.కే చెప్పిన తర్వాత పెళ్లి ఎలా జరపాలి, ఎక్కడ?" అన్న విషయాన్ని చర్చించుకున్నారు ఇద్దరి పేరెంట్సూ కలిసి. ఏదో అడగటానికి ఇబ్బంది పడుతున్న అక్షర తండ్రి ప్రకాశరావును ఉద్దేశించి ఆనందరావే అన్నాడు.

"ఆర్భాటాలకు పోయి అనవసర ఖర్చులు పెట్టి అప్పులపాలు కాకుండా పెళ్లి సింపుల్‌గా చేద్దాం. కట్న కానుకలు, లాంఛనాలు ఇవన్నీ మా ప్రిన్స్‌పుల్‌కు విరుద్ధం. పెళ్లికయ్యే ఖర్చులో కూడా సగభాగం మాది!"

"అదేంటి?"

"అది అంతే! అది అలా జరగకుంటే అక్షరను మాత్రమే కాదు ఆడపిల్లలందరినీ అవమానించినట్టవుతుంది. అంతేకాదు ఆడపిల్లను కన్న తల్లిదండ్రులకూ అవమానమే! అది నాకూ, అనుపమకూ కూడా ఇష్టం లేదు. ప్రకాశరావుగారూ! నేను ఒక మాట అంటాను. దయచేసి మీరు ఏమీ అనుకోవద్దు. ఇందాక నేను 'కట్నకానుకలు వద్దని, పెళ్లి ఖర్చు సగం మాది అనీ అంటుంటే 'అదేంటి?' అని మీరు అన్నారే అది నాకు నచ్చలేదు. ఆడపిల్ల తండ్రి అయినంత మాత్రాన మగపిల్లవాడి తండ్రి ముందు ఇలా ఆత్మన్యూనతను చూపించటం, 'కట్నం ఇవ్వకపోవటాన్ని' చిన్నతనంగా భావించటం మగపిల్లలు మారాలి, వాళ్లను కన్నవాళ్లు మారాలి అని అందరూ చెబుతారు గానీ అసలు ముందుగా మారాల్సింది ఆడపిల్ల తల్లిదండ్రులేనండీ!

'మా అమ్మాయి ఆడపిల్ల అయినంత మాత్రాన ఎందులో తక్కువ? నేనెందుకు కట్నం ఇవ్వాలి?' అన్న అందమైన అహం వాళ్లలో ఉంటే అది ఈ కాలానికి తగ్గట్టుగా మంచి శోభను ఇస్తుంది" అన్నాడు ఆనంద రావు. "నేనొక పెద్ద స్పీచ్ ఇచ్చానేమో క్షమిం చాలి.." అన్నాడు చేతులు జోడిస్తూ.

జోడించిన ఆ రెండు చేతులనూ అలాగే ఆప్యాయంగా పట్టుకుని "మీ ఉత్తమ సంస్కారం ఆశ్చర్యంతో పాటు నన్ను సిగ్గుప డేలా చేస్తోంది. మీలాంటి వాళ్లు ఈ రోజుల్లో కూడా చాలా అరుదు!" అన్నాడు ప్రకాశ రావు మనస్ఫూర్తిగా.

"మా అమ్మాయి అదృష్టవంతు రాలు...మంచి సంస్కారవంతుల ఇంటికి కోడలుగా వెళుతోంది" అంది రాజ్యలక్ష్మి.

"మా అబ్బాయీ అదృష్టవంతుడే! చదువూ, స్వతంత్రభావాలు, మంచి వ్యక్తిత్వం ఉన్న మీకు అల్లుడు కాబోతు న్నాడు" అంది అనుపమ. అందరూ నవ్వుకు న్నారు సరదాగా.


అప్పటిదాకా బయట లాన్‌లో కూర్చుని మాట్లాడుకున్న అభిషేక్, అక్షర చిరునవ్వు ముఖాలతో లోపలికి వచ్చారు.

"మీరు ఇక్కడే ఉన్నారా. అటు నుంచి అటు ఏ సినిమాకో, పార్క్‌కో చెక్కేశారేమో అనుకున్నాను" అని జోక్ వేశాడు ఆనంద రావు.

"అక్షర కొన్ని కండిషన్స్ పెట్టింది మా పెళ్లికి! తన కెరీర్‌కి, తన జాబ్‌కి ఎలాంటి పరిస్థితుల్లోనూ మనమెవ్వరం అడ్డురాకూడ దని! తను మంచి డాన్సర్ అట. పెళ్లయితే తన కళ ఎక్కడ అడుగంటిపోతుందోనని తన భయం! తను వాటిని 'కండిషన్స్' అన్నా నాకు అలా అనిపించలేదు. తన ఫ్యూచర్ ప్లాన్స్‌ను నాతో జస్ట్ చెప్పింది అంతే! అనిపిం చింది. అందుకే అన్నాను... 'మన పెళ్లయిన తర్వాత మన ఇద్దరి జీవితాలు ఒకటయినా మన కెరీర్‌లు, మన ఇష్టాయిష్టాలు వేరువేరు. మీకు సంబంధించిన వాటిలో నా జోక్యం, నా అధికారం ఉండవు. ఆ విషయంలో ఎలాంటి సందేహాలూ పెట్టుకోవాల్సిన అవ సరం లేదన్నాను" అన్నాడు అభిషేక్.

తను సీరియస్‌గా తీసుకుని ఏకాంతంలో అన్న మాటలను అతను అలా అందరి ముందూ మామూలు విషయంగా మాట్లాడు తుంటే సిగ్గుపడుతూ చిరుకోపంతో అభిషేక్ వంక చూసింది అక్షర.

చిరునవ్వుతో అక్షరను దగ్గరకి తీసుకుని



భుజం చుట్టూ చెయ్యేసి ఆ ఆత్మీయ స్పర్శతోనే తన భరోసాను తెలియజేసింది అనుపమ. హెచ్చుతగ్గులు, ఆడ..మగ తేడాలు, మీరు.. మేము వేరు వేరు అన్న దూరాలు లేని ఆ దగ్గరితనం, ఆ సమాన భావం, ఎవరూ ఎవరినీ నొప్పించని సహృదయత్వం.. ఒక స్నేహపూర్వకమైన వాతావరణాన్ని అక్కడ సృష్టించి అందరికీ హాయిని కలిగించింది.

## తమన్నా కోరిక!

తమన్నా అంటేనే కోరిక అని అర్థం వస్తుంది. అలాంటి తమన్నాకే ఓ 'తమన్నా' (కోరిక) వుందిట. అదేంటంటే- బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌తో హీరోయిన్‌గా నటించాలని వుందిట. గ్రీకు వీరుడిలా భలేగా కనిపించే హృతిక్‌కి తను జోడీగా నటించాలనేది తన ప్రగాఢమైన కోరిక. అంతేకాదు, ఆ సినిమాకి సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తేగనక ఇంకా బావుంటుందిట. తమన్నా ఆలోచనలు బానే వున్నాయి. కానీ అది ఆచరణలోకి రావాలంటే తగిన నిర్మాతలెవరైనా ముందుకు రావొద్దూ?

ooo

మొదటిసారి అత్తవారింటికి వెళుతున్న కొడుకు అభిషేక్ కోసం బట్టలు సర్దిపెడుతోంది అనుపమ.

"అభీ! మొదటిసారి అత్తవారింటికి వెళుతున్నావ్! అక్కడి వాతావరణం మనుషులు నీకు కొత్త! అలాగే నువ్వూ వాళ్లకు కొత్త. చాలా జాగ్రత్తగా. ఏం మాట్లాడినా ఏ పని చేసినా ఒకటికి రెండుసార్లు ఆలోచించి చెయ్యి. 'మా అల్లుడు ఇలాంటి వాడు' అని ఒక అభిప్రాయానికి వాళ్లు వచ్చే సమయం ఇదే. 'ఫస్ట్ ఇంప్రెషన్...' అన్నారు చూడు! అది జీవితాంతం అలా నిలిచిపోతుంది. ఆడపిల్ల తల్లిదండ్రులకు కూతురి పెళ్లి అయిన కొత్తలో 'వీళ్ల ఎలాంటి వాళ్లో... మా అమ్మాయిని ఎలా చూసుకుంటారో...' అన్న భయాందోళనలు ఉండటం సహజం. కని, పెంచి, పెద్ద చేసిన తల్లిదండ్రులను పుట్టిపెరిగిన ఇంటిని వదిలిపెట్ట రావడం అంటే ఆ అమ్మాయికీ అలాగే ఉంటుంది. కాబట్టి నువ్వు చాలా చక్కగా టాకిల్ చేయాలి. 'మీ అమ్మాయికి నేనున్నాను. మీరు దిగులు పడకండి' అన్న భరోసాను వాళ్లకు నువ్వు ఇవ్వాలి. అమ్మాయిని తీసుకొచ్చేటప్పుడు. కన్నవాళ్ల మీద మరింత ఎక్కువగా బెంగపడకుండా ధైర్యాన్ని, నమ్మకాన్ని తనలో నింపే ప్రయత్నం చెయ్యి. 'ఎప్పుడంటే అప్పుడు నువ్వు మీ అమ్మానాన్నలను చూడటానికి రావచ్చు... అక్కడ నీకు ఇంకో అమ్మా, నాన్నా ఉన్నారు. జస్ట్ ఇల్లు మారుతున్నా అనుకో' అని చెప్పడం మర్చిపోకు!" అంది అనుపమ ఊపిరి తీసుకోవడం కూడా మర్చిపోయి గబగబా మాట్లాడుతూ.

తల్లి ఆరాటాన్ని అర్థం చేసుకున్న అభిషేక్ చిరునవ్వు నవ్వుతూ "ఆడపిల్లను అత్తవారింటికి పంపిస్తున్నప్పుడు తల్లి చేసే హితబోధలా మగపిల్లవాడినయిన నాకు నువ్వు హితబోధ చేస్తున్నావ్?" అన్నాడు.

"ఆడపిల్లకు తల్లి అత్తింట్లో ఎలా మసులుకోవాలో చెప్పకపోయినా వచ్చే ప్రమాదం లేదు గానీ తన కొడుక్కి అత్తింట్లో ఎలా ప్రవర్తించాలో చెప్పకపోతే మాత్రం ప్రమాదం! ఈ రోజుల్లో పొద్దున్నే పేపరు తెరిస్తే.. ఎన్ని చూడటం లేదు!"

"నేను ఆ టైప్ కాదులే అమ్మా!"

"కాదు అని



తెలుసు. అయినా ఎందుకయినా మంచిదని చెబుతున్నాను. 'నువ్వు మంచి అబ్బాయివి' ఇంతవరకూ! 'మంచి అల్లుడివి' కూడా కావాలంటే తల్లిగా నీకీ మాటలు చెప్పటం నా బాధ్యత కదా. మీ అత్తమామల దగ్గర 'అల్లుడి'గా కాక, వాళ్ల 'కొడుకు'గా ఉండు. అక్షర మెళ్లో తాళి కట్టిన మరుక్షణం నుంచే 'నాకు మరో పేరెంట్స్ ఉన్నార'ని నువ్వు అనుకొనే ఉండాలి బహుశ...! అప్పుడు ఆలోచన రాకపోతే ఇప్పుడయినా తెచ్చుకుని వాళ్ల పట్ల బాధ్యతగా ప్రవర్తించు. 'అల్లుడి'వని నిన్ను వాళ్లు గౌరవించబోతూ మర్యాదలు చేయబోతారు. 'నేనూ మీలో ఒకడినే' అన్న అర్థం వచ్చేలా మాట్లాడుతూ సున్నితంగా 'నాకు మీ ప్రేమ కావాలి. మర్యాదలు కాదు' అంటూ ఇక్కడ ఎలా ఉంటావో అక్కడా చాలా సామాన్యంగా ఎలాంటి భేషజాలు, హోదాలు లేకుండా ఉండు!" అంది అనుపమ.

"అమ్మా! నాకు టైమ్ అవుతోంది. అన్నం పెడతావా ఇక!" అన్నాడు అభిషేక్ చేతులు కడుక్కుంటూ.

కొడుకుకు కంచంలో అన్నం పెడుతూ "పెళ్లి అయిందంటే అమ్మాయి జీవితంలోనే కాదు అబ్బాయి జీవితంలోనూ చాలా మార్పులు వస్తాయి. అవన్నీ తెలుసుకోవాలి నువ్వు! పాత అలవాట్లు మానుకొని సరికొత్తవి అలవాటు చేసుకోవాలి! ఇక నుంచీ అంటే అక్షర ఈ ఇంట్లో అడుగుపెట్టిన మరుక్షణం నుంచీ ఇప్పటిలా 'అమ్మా! అన్నం పెట్టు! అమ్మా! నా బట్టలు తీసిపెట్టు! అమ్మా.. నా 'టై' ఎక్కడ పెట్టావు? అని ప్రతిదానికీ నన్ను పిలవటం మానెయ్యాలి. ఏదడిగినా నీకేం కావాలన్నా అక్షరనే అడగాలి" అంది అనుపమ నవ్వుతూ.

"నువ్వలా మాట్లాడుతుంటే నాకు బాధగా ఉంది" అన్నాడు అభిషేక్ బుంగమూతి పెట్టి.

"నేనిలా మాట్లాడకపోతే రేపు నువ్వు మారకపోతే అక్షర బాధపడాల్సి వస్తుంది. నువ్వు బాధ పడినా పరవాలేదు గానీ తను బాధ పడకూడదు. ఎందుకంటే ఈ ఇంట్లో నేను ఒంటరిని అన్న భావం ఈ ఇంటి కోడలిగా అక్షర మనసులోకి రాకూడదు గనుక!"

తల్లి సంస్కారానికి ముచ్చటపడ్డాడు అభిషేక్.

"అమ్మా! ఇంకా కాపురానికి ఈ ఇంట్లో అడుగయినా పెట్టని కోడలి గురించి ఎంతగా ఆలోచిస్తున్నావ్?" అన్నాడు.

"ఎందుకంటే నేనూ ఒక స్త్రీని గనుక! స్త్రీ హృదయం స్త్రీకే అర్థమవుతుంది గనుక! కొత్తగా సంసార జీవితంలో అడుగు పెట్టిన ఆడపిల్లకు తన భర్త ప్రతిదానికీ తన మీద ఆధారపడి ఉండాలనీ అతనికి ఏది కావాలన్నా తననే అడుగుతూ ప్రతి నిమిషం తన చెంతనే ఉండాలని కోరుకుంటుంది గనుక!"

"అయితే నీ కొడుక్కి నువ్వు దూరమవుతానన్న బాధ లేదా నీకు!"

జీవితంలో వచ్చే మార్పులను 'ఇవి

సహజసిద్ధమైనవి' అన్న స్పృహ మనలో ఉంటే మన మనసూ అందుకు అనుగుణంగా ముందే సిద్ధమయిపోతే బాధ ఉండదు- నీ మీద కొండంత నమ్మకంతో, ప్రేమతో నీ జీవితంలోకి నడిచి వస్తున్న నీ ఇల్లాలిని గౌరవించడానికి, ప్రాముఖ్యతనివ్వటానికి నువ్వూ సిద్ధంగా ఉండాలి మరి!" అంది అనుపమ కొడుకును ఉద్దేశించి.


"అమ్మా! నాకో డౌట్!"

"ఏంటి?"

"నువ్వు పెళ్లి చేసుకుని కొత్తగా ఈ ఇంటికి కాపురానికి వచ్చినప్పుడు బామ్మ నీతో ఇలాగే ఉండేదా?"

ఆ మాటలకు చిరునవ్వుతో అభిషేక్ వంక చూసింది అనుపమ.

"బామ్మ నన్ను సినిమాల్లో సూర్యకాంతంలా పెట్టిన బాధలు ఏవీ లేవు గానీ 'నేను అత్తగార్ని' అని ప్రతిక్షణం గుర్తుండేది ఆవిడకు. వచ్చిన కొత్తలో 'మా కోడలు', 'మా కోడలు' అని అందరికీ గొప్పగా చెప్పుకుంటూ ఆ తరువాత కోడలంటే 'ఇంటి పని చేయటానికే వచ్చినట్లు' చూసేది. కోడలంటే ఎలా ఉండాలో కొన్ని నియమనిబంధనలు ఏర్పరిచి, ఒక గిరి గీసి ఆ పరిధిలోనే నేనుండాలి అన్నట్టు తన మాటల ద్వారా చేతల ద్వారా నిరంతరం నాకు గుర్తు చేస్తూ ఉండేది. దాంతో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయినట్లు ఫీలయ్యేదాన్ని. నా ఇంట్లో నేనున్న భావం రాకుండా ఎవరింట్లోనో, ఎవరి కోసమో ఉంటున్న భావం కలిగేది. మీ నాన్నగారు సైతం ఎప్పుడు మా పుట్టింటికి వచ్చినా 'నేను అల్లుడ్ని' అన్న విషయాన్ని ప్రతి నిముషం గుర్తుంచుకుంటూ బిగుసుకుపోయి తెచ్చిపెట్టుకున్న దర్పం, దర్జాలతో కృత్రిమంగా కనిపించేవారు. 'అత్తవారింట్లో అల్లుడు మూడు రోజుల కన్నా ఎక్కువ ఉండకూడదు. ఉంటే విలువ ఉండదు' 'చీటికీ.. మాటికీ అల్లుడు అత్తవారింటికి వస్తే గౌరవం ఉండదు' వంటి మాటలతో ఆయనా ఒక పరిధి గీసుకుని ఆ పరిధిలో ఒక సింహాసనం వేసుకుని కూర్చున్నట్లుగా అనిపించేది నాకు. మా అన్నలు, తమ్ముళ్లలా ఈయన మా అమ్మా, నాన్నలతో 'ఫ్రీ'గా కలిసిపోయి ఎందుకుండరు? అనిపించేది. ఏదో పని చేస్తే మా నాన్న నేల మీద కూర్చుంటే ఆయన కుర్చీలో కాలుమీద కాలేసుకుని కూర్చోవటం, అల్లుడు వచ్చాడన్న మర్యాదతో స్పెషల్ వంటలు చేసి అమ్మ అన్నం వెండిపళ్లెంలో వడ్డించాలని 'అల్లుడు గారూ రండి!' అని ప్రతీదానికీ నాన్న ఆహ్వానించాలనీ ఆశించటం, ఎదురుచూడటం నన్ను బాధించేవి. ఆశ్చర్యకరమైన విషయం




ఏమిటంటే అలాంటి వాతావరణం నుంచే వచ్చిన అమ్మానాన్నలు సైతం ఉరుకులు పెట్టుకుంటూ, తెగ హడావుడీ పడిపోతూ సంతోషంగానే ఈయనకు సకల మర్యాదలూ చేసేవాళ్లు. స్థూల విషయాలు తప్ప సూక్ష్మ విషయాలవైపు దృష్టి, మనసు పోని ఆ కాలంలో నుంచి వచ్చిన వాళ్లు మా అల్లుడు పండక్కి స్కూటరో, కారో కావాలని అడగటం లేదు. అదనపు కట్నాల కోసం డిమాండ్ చేయడు.. పెట్టిన బట్టలు



తీసుకుని వెళ్లిపోతాడు.. ఎంత బుద్ధిమంతుడో అని మురిసిపోయేవారు. కొత్త పెళ్లికూతురి బిడియం, కొత్తదనం, నాలో పోయిన తర్వాత నేను మాట్లాడే మాటల్ని విని చాలా మారిపోయారులే ఆ తర్వాత...!

"ఇక అత్తింట్లో మీ బామ్మ.. కొడుకు ముందు నన్ను నెత్తిన పెట్టుకుని, కొడుకు లేనప్పుడు నన్ను సాధించి, తప్పులెంచినా నాకు ఆమె మీద సానుభూతే తప్ప కోపం వచ్చేది కాదు. ఆమె స్థాయిని, ఆ కాలపు కుటుంబ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని అవగాహనతో మసలుకొనేదాన్ని" అంది అనుపమ గడచిపోయిన రోజులను గుర్తుకు తెచ్చుకుంటూ.

"యూ ఆర్ గ్రేట్ అమ్మా!" అన్నాడు అభి

## పాపం స్నేహా!

రెండేళ్లుగా ఒక హిట్ కోసం ఆశగా ఎదురు చూస్తున్న స్నేహకి 'నీ సుఖమే నే కోరుకున్నా' కూడా నిరాశను మిగిల్చింది. **2006**లో వచ్చిన 'శ్రీరామదాసు' తర్వాత మధుమాసం, మనసు పలికే మౌనరాగం, మహారథి.. తాజాగా 'నీ సుఖమే నే కోరుకున్నా' సినిమాలు ఫ్లాపై స్నేహ కెరీర్‌కి నష్టాన్నే చేకూర్చాయి. ఆమె ప్రస్తుతం పాండురంగడు, ఆదివిష్ణు సినిమాల్లో నటిస్తోంది. 'పాండురంగడు' చిత్రంపైనే స్నేహ ఆశలన్నీ పెంచుకోవడం సహజమే. మరి ఆమె ఆశలు ఎలా నెరవేరుతాయో!

షేక్.


"అంత పెద్ద మాటలు వాడి నన్ను అసౌకర్యానికి గురిచేస్తున్నావ్ నువ్వు! జీవితంలో ఎలాంటి వడుదుడుకులకు గురికాకుండా సామాన్యంగా ఉన్నది ఉన్నట్లుగా గడవటానికి మనిషికి కావల్సింది గొప్పతనం, తెలివితేటలు కాదు. మనకు మనంగా తెచ్చిపెట్టుకున్న ఆధిక్యభావం, హోదా, ప్రాముఖ్యత ఇవేవీ లేకుండా సింపుల్‌గా, నేచురల్‌గా మనం ఎలా ఉండాలో అలా ఉంటే చాలు. అవే మనిషికి గౌరవాన్ని, ఎదుటివాళ్ల ప్రేమను సంపాదించి పెడతాయి. 'నన్ను గౌరవించు!' అని మనం ఎదుటివాళ్లను అడగకూడదు. మనం ఎలా ఉండాలో అలా ఉంటే అది.. అడక్కుండానే మనకు గౌరవాన్ని, మన మీద ఇష్టాన్ని తెచ్చిపెడు

తుంది. నువ్వు కూడా అలా ఉండాలన్నదే నా కోర్కెరా అభీ" మొదటిసారి అత్తగారింటికి వెళుతున్నావ్...'అత్తింటి అల్లుడు'లా అక్కడ ఉంటావేమో అన్నదే నా ఆలోచన" అంది అనుపమ.

"అమ్మా! నువ్వు ఏమీ అనుకోనంటే నేను ఒక్క మాట అంటాను" సందేహిస్తూ అన్నాడు అభిషేక్.

"అను.. నీకు పూర్తి స్వేచ్ఛ ఉంది" అంది అనుపమ.

"అమ్మలు.. 'ఇలా ఉండు.. అలా ఉండు' అని వాళ్ల పిల్లలకు ఇన్నేసి మాటలతో చెప్పవసరం లేదు నిజానికి. వాళ్ల జీవనశైలి, వాళ్ల పెంపకం ఇవన్నీ ఆల్రెడీ వాళ్లకు ఆ విషయాలు చెప్పే ఉంటాయి" అన్నాడు అభిషేక్ ఇన్‌డైరెక్ట్‌గా అమ్మను అలా మెచ్చుకుంటూ. ఆ మాటల భావాన్ని గ్రహించి, మౌనంగా ఎయిర్‌బ్యాగ్‌ను చేతికందించి చిరునవ్వుతో... అత్తగారింటికి వెళుతున్న కొడుకుకు వీడ్కోలు చెప్పింది అనుపమ.




○○○

సిరిసిరిమువ్వల సవ్వడి.. లోపలి నుంచి సన్నగా చెవులకు సోకుతూ అందంగా వినిపిస్తోంది. అక్షర తన గదిలో డ్యాన్స్ ప్రాక్టీస్ చేసుకుంటోంది.

"కోడలు వచ్చినప్పటి నుంచీ మన ఇల్లు సందడిగా ఉంది. ఆ మువ్వల శబ్దం ఎంత బాగుందో చూడు!" అన్నాడు ఆనందరావు భార్య అనుపమతో.

"మనకు సందడి వచ్చింది. కానీ వాళ్ల పుట్టింట్లో సందడి పోయింది. ఎంత బాధపడుతున్నారో పాపం" అంది అనుపమ.

తన గురించి తాను కన్నా ఇతరుల గురించి ఎక్కువగా ఆలోచించే భార్య మనస్తత్వం ఆనందరావుకు కొత్త కాదు. తక్కువ వాల్యూమ్ పెట్టి టీవీలో వస్తున్న హిందీ సినిమాను చూస్తూ కూర్చున్న ఇద్దరూ కొంతసేపు అది చూడటంలో మునిగిపోయారు.

"ఉత్తరాదివాళ్లు చూడండి. అత్తగార్ని కూడా 'మా' అనే అంటారు. మనవాళ్లలో ఆ అలవాటెందుకు లేదో" అంది ఆ సినిమా చూస్తూ అనుపమ.

"ఇప్పుడు నీకు.. నీ కోడలితో 'అమ్మా' అని పిలిపించుకోవాలని ఉందా?" అన్నాడు ఆనందరావు నవ్వుతూ.

"నాకుంటే సరిపోదు. మన సంస్కృతి సంప్రదాయాల్లో ఆ పద్ధతి ఉండాలి. మాటవరసకి విషయం చెబుతున్నానంతే! అదయినా ఎందుకు అలా అనిపించిందంటే.. ఉదయం అక్షర డైనింగ్ టేబుల్ మీద భోజనం చేసి అక్కడి అలవాటుగా ఎంగిలి కంచం అలాగే వదిలేసి లేచి చెయ్యి కడుక్కుంది. వాళ్ల అమ్మ దగ్గర ఉన్నంత చనువుగా నా దగ్గర ఉన్నందుకు. నేను హాయిగా ఫీలవుతూ కంచం తీయబోతున్న సమయంలో మళ్లీ హడావుడిగా వచ్చి "సారీ.. అత్తయ్యా మర్చిపోయాను" అంటూ బలవంతంగా నా చేతిలోని కంచం తీసుకుంది. పగటి నిద్ర తనకు అలవాటు కాబోలు వెళ్లి పడుకుంది. అంతలోనే ఉలిక్కిపడినట్లు లేచి చకచకా ముఖం కడుక్కుని వచ్చింది. ఉదయం ఆలస్యంగా లేచి లేస్తూనే వంటింట్లోకి వచ్చి నాకు 'సారీ' చెప్పింది. 'అత్తగారింట్లో ఇలా ఉండాలి... అలా ఉండాలి' అని చెప్పినట్లున్నారు వాళ్ల అమ్మగారు. అందుకే ఈ ఇంట్లో.. అడుగుదీసి అడుగేయటానికి భయపడుతోంది. నేను ఎంత మామూలుగా ఉంటున్నా తను చనువు బదులు డిస్టెన్స్ మెయిన్‌టైన్ చేయడం చూసి 'తరతరాలుగా వస్తున్న పద్ధతులు భావాలలో మార్పు రావటం అంత ఈజీ కాదని అనిపించింది" అంది అనుపమ.

"వస్తుంది.. త్వరలోనే వస్తుంది. అబ్బాయి పెళ్లి చేసిన అమ్మలందరూ నీలా ఆలోచిస్తే ఆ రోజు తప్పక వస్తుంది" అన్నాడు ఆనందరావు ఆనందంగా.

★

## కొత్త ప్రేమ

క్రికెటర్ యువరాజ్‌సింగ్‌తో దీపిక ప్రేమాయణం అంటూ ఇటీవలి వరకూ వార్తలు జోరుగా వచ్చాయి. కానీ తాజాగా ఈ కథలో ట్విస్ట్ ఏంటంటే-యువరాజ్‌తో ఆ ప్రేమ బెడిసికొట్టిందనీ, 'సావరియా' సినిమా ఫేమ్ రణబీర్ కపూర్‌తో దీపికకి చెలిమి పెరిగిందనేది బాలీవుడ్ న్యూస్. వీళ్లిద్దరూ ఇంతదాకా కలిసి నటించడానికి ఏ సినిమానీ ఒప్పుకోకపోయినా 'పెప్సీ' వాళ్ల యాడ్ ఫిలింలో షారుఖ్‌తో కలిసి ఈ ఇద్దరూ నటించారు. ఇద్దరూ యువతారలలో తమదైన గుర్తింపు తెచ్చుకున్నవాళ్లే గనక మరింత పబ్లిసిటీ సంపాదించేందుకే ఈ కొత్త ప్రేమ'కథ' ఏమో అని సందేహిస్తున్నారు సినీజనాలు.

